Surya

D- 16/01/14




అధికారులను అడుగుతోన్న సందర్శకులు
ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మెట్రో స్టాల్‌కు పెరిగిన రద్దీ
ఎగ్జిబిషన్‌లో లక్షకు పైగానే

# మాకు మెట్రో స్టేషన్ ఎక్కడ?

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: సార్...! మెట్రో రైలు స్టేషన్‌లు ఎక్కడెక్కడ ఉంటున్నాయి..? టిక్కెట్ ధర ఎంత..? లాలాగూడాలో ఉంటున్నాము. మాకు ఏ స్టేషన్ దగ్గరుంటుంది..సార్..? తిరునగరి క్రిష్ణ మెట్రోరైలు స్టాల్‌లోని అధికారిని ప్రశ్నించారు. ప్రతి 2-3 కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉంటుంది. మీకు తార్నాక, మెట్టుగూడ రెండు స్టేషన్‌లు దగ్గరలోనే ఉంటాయి. ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి నాగోల్-మెట్టుగూడల మధ్య రైలు మెదలవుతుంది. అని అధికారి వెల్లడించారు. ఇదీ బుధవారం నాంపల్లి ఎక్జిబిషన్ మైదానంలో ఏర్పాటుచేసిన హైదరాబాద్ మెట్రో రైలు స్టాల్ వద్ద చోటుచేసుకున్న సంభాషణ. సంక్రాంతి పండగ అయినా హెచ్ఎంఆర్ స్టాల్‌కు లక్షకుపైబడి సందర్శకులు వచ్చి తిలకించారు. స్టేషన్‌లు, టిక్కెట్ ధరలు, మా కాలనీలకు రైలు మార్గం ఎంత దూరం, ఎంత వేగంతో వెళ్తుంది. ఎన్నిబోగీలుంటాయి.. ఎంత మంది ప్రయాణించవచ్చును అనే ప్రశ్నలను వేసి అధికారుల నుండి సమాధానాలను స్వీకరించారు. వీరిని నియంత్రించడానికి హెచ్ఎంఆర్‌కు చెందిన 9 మంది పోలీసుల బృందం శ్రమించింది. అనంతరం మెట్రోరైలు ఎండి ఎన్‌విఎస్ రెడ్డి మాట్లాడుతూ సందర్శకుల స్పందన నం స్వాగతిస్తున్నామని, నగరవాసుల సౌకర్యవంతమైన ప్రయాణానికే ప్రభుత్వం మెట్రో రైలును ప్రవేశపెడుతోందని చెప్పారు. సందర్శకులు రద్దీగా ఉండే సమయంలో రాకుండా, ఇతర వేళల్లో వస్తే మరిన్ని వివరాలు, కోచ్‌లను తిలకించేందుకు సమయం అధికంగా ఉంటుందని సూచించారు. నగర, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన సందర్శకులను ఆయన ఈ విధంగా విజ్ఞప్తి చేశారు.

